# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 7 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5


## పదవ స్థానంలో నిలిచిన కామారెడ్డి ఎమ్మెల్యే



కామారెడ్డి రూరల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06 తెలంగాణ రాష్ట్రంలో పీపుల్స్ పల్స్ నిర్వహించిన సర్వేలో టాప్ 10 ఎమ్మెల్యేలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పదవ స్థానం సంపాదించుకున్నారు. పీపుల్స్ పల్స్ సంస్థ సౌత్ ఫస్ట్ వెబ్ ద్వారా మార్చి 28 నుండి ఏప్రిల్ 3 వరకు 15 నెలల కాలంలో ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే నిర్వహించారు. ఇందులో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి పదవ స్థానంలో నిలిచారు. నియోజవర్గంలోని 450 నుండి 500 శాంపిల్ సేకరించమని సంస్థ శనివారం తెలిపింది.

# ఆ గ్రామంలో నీటి కరువు

### ఏ అధికారి ఆ గ్రామాన్ని పట్టించుకోలేక పోవడం గమనార్ధం

### ఎన్నిసార్లు విన్నవించిన చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు

### గ్రామస్తులు అందరూ కలిసి చందాలు వేసుకుని బోరు వేయించుకొని ఆదర్శంగా నిలుస్తున్న ఆ గ్రామస్తులు



**సదాశివనగర్.ఏప్రిల్ 6( ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండల్ లింగంపల్లి గ్రామంలో గత నెల రోజుల నుండి నీటి సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్ వరకు ఎవరి సహాయం లేకుండా ఏ నాయకుడు చేయని పనులను సైతం గ్రామ ప్రజలు ప్రతి ఇంటికి 500 రూపాయల చొప్పున జమ చేసుకొని గ్రామానికి సంబంధించిన రెండు బోర్లు నీటి కరువుతో కటకట లాడగా నూతన బోరు కోసం గ్రామ మాజీ తాజా సర్పంచులతో సహా గ్రామ వివిధ పార్టీల అధ్యక్షులు మండల అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు మాజీ తాజా జెడ్పిటిసి ఎంపిటిసిల తో సైతం ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్ కి గోడు వినిపించుకున్న ఎవరు ఎలాంటి సహాయం చేయనప్పటికీ గ్రామ ప్రజలు వి డి సి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి 500 రూపాయల చొప్పున జమ చేసుకొని నూతన బోరు దాదాపు అక్షరాల రెండు లక్షల 50 వేలతో అలాగే కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో లేనటువంటి బావిని నూతన పైప్ లైన్ తో సుమారు 30 వేల రూపాయలు ఖర్చు పెట్టి రిపేర్లు చేయించి నీటి దాహం తీర్చుకుంటున్న గ్రామస్తులు తెలిపారు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారని ఇటీవలే కలెక్టర్ టోల్ ఫ్రీ నెంబర్ కి మొరపెట్టుకున్నప్పటికీ ఎలాంటి మార్పు రాలేదని ఎమ్మెల్యే దగ్గరికి వెళ్ళిన ఎలాంటి సహాయక చర్యలు అందలేదని గ్రామస్తులే ముందడుగు వేసి తమ గ్రామ సమస్యను తామే పరిష్కరించుకుంటున్నారు గ్రామస్తులు ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేపడితే ఈ ప్రభుత్వం ఉండి లేనట్టుగా ఉందని ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్న తమ చిన్న నీటి సమస్య కూడా తీర్చలేనంతా దౌర్భాగ్యమైన స్థితిలో లో ఈ ప్రభుత్వం ఉందని అందుకే తమ గ్రామ సమస్యను తామే పరిష్కరించుకుంటున్నామని వాళ్ల ఓట్ల కోసం మాత్రమే ప్రజల దగ్గరకు వస్తారని ఏ ఒక్క సమస్యను కూడా తీర్చలేదని అలాంటప్పుడు ఈ ప్రభుత్వాలు ఉన్నా లేకున్నా ఒకటే అని గ్రామస్తులు వాపోతున్నారు ఇప్పటికైనా ఎమ్మెల్యే మధన్ మోహన్ నూతన బోరు కి సహకరించి బోరు కి పెట్టిన ఖర్చు నీ బిల్ చేయించి గ్రామస్తులకు ఇపాయ్యాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు



## పలు గ్రామాలలో పాదయాత్ర చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

**రెంజల్, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):** అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రెంజల్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై బాపూ,జై భీమ్, జై సంవిధన్ అనే నినాదంతో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పథకాల గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జావిదోద్దిన్,సాయి రెడ్డి,సాయిబాబా గౌడ్, ధనుంజయ్, రాములు, నితిన్, అనిల్,రాజు, కార్తీక్, కిరణ్,రాకేష్,శ్రీకాంత్,దత్తు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్6(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు మడపు శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు.దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి బాలకిషన్,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు దేవిసింగ్ నాయకులు శ్రీకాంత్,అంజయ్య,నరేందర్ రెడ్డి,కిషన్,శేఖర్,గోపాల్,రాజు, రాములు, వెంకట్ రెడ్డి, సదానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏఎస్‌పి



**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 6.** మాచారెడ్డి చౌరస్తా లో కొత్తగా ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను కామారెడ్డి ఎఎస్పీ చైతన్య రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ మాచారెడ్డి, పాల్వంచ మండల ప్రజలకు సీసీ కెమెరాల అవసరాలను తెలియజేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సహకరించిన మాచారెడ్డి చౌరస్తా లోని షాప్స్ యజమానులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీ సీతారాములోరి కల్యాణం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 6.** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆదివారం సీతారాముల కళ్యాణం మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎన్జీవో ఎస్ కాలనీలో సీత రాములా కళ్యాణం రంగా రంగా వైభవంగా కొనసాగింది. భక్తులు సీత రాములకు ఒడి బియ్యం పోశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కమిటీ మెంబర్స్ సిద్ధారెడ్డి, ఎస్ శ్రీనివాస్, శ్రీకాంత్, పంపరి శ్రీనివాస్, దామోదర్, లక్ష్మి నారాయణ, నగేష్ నాయక్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**బీబీ పేటలో..**

బిబిపేటలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భాగంగా కళ్యాణం పూర్తి కాగానే బట్టుపల్లి మహేశ్వరి, రమేష్ గౌడ్ ల కూతురు కుమారి ప్రదీప్తి సాయి చేసిన కూచిపూడి నృత్యం పలువురిని ఆకర్షించింది. అమ్మాయికి సీతారామచంద్ర ఆశీస్సులు కలగాలని పండితులు భగవంతుని కోరారు.




## టిజివిపి ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కోచింగ్ ప్రారంభం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 6.** కామారెడ్డి జిల్లా కేంద్రంలో టీజీవీపి ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించినట్లు జిల్లా అధ్యక్షుడు గంధం సంజయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ ( టిజివిపి ) కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఫ్రీ కోచింగ్ సెంటర్ కామారెడ్డి పట్టణంలో ఉన్నటువంటి సందీపని ఇంటర్మీడియట్ కళాశాలలో నిర్వహించడం జరుగు తుందన్నారు. రిజిస్ట్రేషన్ గడువు 07/04/2025 నుండి 10/ 04/2025 వరకు ఉంటుందని రిజిస్ట్రేషన్ ఫీజు 250 రూపా యలన్నారు. ఈ యొక్క అవకాశాన్ని పదవ తరగతి పూర్తి చేసు కున్న ప్రతి ఒక్క విద్యార్థి యొక్క అవకాశాన్ని వినియోగించు కోవాల్సిందిగా కోరుతున్నాం. మరింత సమాచారం కోసం సెల్, నెంబర్ 9381692262, 9390628067, 6301040952 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజవర్గం ఇంచార్జ్ సమీర్, యోగేష్, నరేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలకు ఆర్థిక సహాయం అందజేత

### జడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఉభయ ఆలయాలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం కు మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని 5010/- నగదు ను అందజేశారు.కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గి రెడ్డి మహేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గాండ్ల నర్సింలు, అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం





**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 6( ప్రజాజ్యోతి):** కన్నుల పండువగా వేద పండితుల మధ్య భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని గోపాల్ పేట్,తాండూర్ గ్రామంలోని రామాలయాల్లో సీతారాముల కళ్యాణం మహోత్సవం ఆలయ ధర్మ కర్తలు మొలుగు అంజయ్య, కొమ్మ శ్రీనివాస్, కొమ్మ దత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీతా లక్ష్మణ సమేతుడైన శ్రీ రామచంద్ర మూర్తి ఉత్సవమూర్తులను పల్లకిలో డీజే సప్పుళ్ల మధ్య,భక్తుల రామ నామ కీర్తనలతో,ప్రధాన వీధుల గుండా ఊరేగించి రామాలయంలో శ్రీ సీతారాములను కొలువు తీసారు. 12:20 గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో రామాలయాలు రామనామ స్మరణలతో దద్దరిల్లిపోయింది.సీతారాముల కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు,గ్రామస్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని, వారి కుటుంబాలను చల్లగా చూడాలని భక్తులు వేడుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ ఒలంపియాడ్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఆర్మూర్ పట్టణంలోని నారాయణ ఒలంపియాడ్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల హాజరయ్యారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల, పాఠశాల ఏజీఎం శివాజీ,ప్రిన్సిపాల్ రజనీకుమారిలు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల మాట్లాడుతూ విద్యార్థులపై విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇప్పటినుంచే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఏజీఎం శివాజీ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని,రాబోయే రోజుల్లో మరిన్ని




కార్యక్రమాలు చేపడతామని అన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. నారాయణ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డిలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్స్ అజీమా, కల్పనా, ఏవో నవీన్, వీపీఎస్ శైలజ రాణి,స్రవంతి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ బీ ర్కూర్ ఎప్రిల్ 06** శ్రీరామ నవమి సందర్భంగా శ్రీరామ నవమి కళ్యాణాన్ని పరిష్కరించుకుని బీర్కూరు మండలంలోని బైరాపూర్ గ్రామంలో రుక్మిణి విఠలేశ్వర ఆలయంలో జరిగిన సీతారాముల కళ్యాణంలో మాజీ జెడ్పిటిసి ద్రోణావల్లి సతీష్ లక్ష్మి దంపతులు పాల్గొని వేదమంత్రాల సాక్షిగా భక్తుల సమక్షంలో వేద పండితుల మధ్య అంగ రంగ వైభవంగా సీతారాముల కళ్యాణం చూడ ముచ్చటగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కళ్యాణాన్ని తిలకించారు అనంతరం మహన్నదానంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు అదనపు పోలీస్ కమీషనర్ (ఎ. ఆర్) రామచంద్ర కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి. సి. పి ( ఎ. ఆర్ ) మాట్లాడుతూ 1908 ఏఉప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లా జిల్లా చంద్వా గ్రామంలో జన్మించారు. అతడు ముట్టుకున్న కుండలో నీటిని తాగడానికి ఆధి పత్య కులాల విధ్యార్థులు నిరాకరించడంతో మొదటిసారి అంటరానితనానికి గురయ్యాడు. సామాజిక,రాజకీయ,బానిసత్యంపై జీవితాంతం,యుద్ధం చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్. స్వరాజ్య ఉద్యమంతో పాటు దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన ఆయన జీవితం రాజకీయ,సామాజిక,చారిత్రక ప్రాధాన్యత కలిగిందన్నారు. ఈ కార్యాక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్,రిజర్వు ఇన్స పెక్టర్స్ తిరుపతి (అడ్మిన్),శ్రీనివాస్ (వెల్ఫేర్),శేఖర్ బాబు,ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్, బషీర్,సి.సి.ఆర్.బి సిబ్బంది,ఐ.టి కోర్ సిబ్బంది,పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది,సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది హోమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

# స్టాలిన్ నిర్ణయం చారిత్రాత్మకం





**జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్**

**రామారెడ్డి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** కమ్యూనిస్ట్ సిద్ధాంతాన్ని రూపొందించి ప్రపంచానికి అందించిన జర్మన్ తత్వవేత్త కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో ప్రతిష్ఠించనున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ గత గురువారం శాసనసభలో ప్రకటించడం హర్షణీయం. ఆ విధంగా ఆయన చేసిన ప్రకటన సమతా సమాజ ఆకాంక్షకు ప్రతిబింబించింది అని చెప్పవచ్చు. హేతువాదానికి ప్రతీకగా నిలిచిన ద్రవిడ నేల తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని ప్రతిష్ఠించనుండడం నిజంగా గర్వించదగ్గ విషయం. నేడు దేశంలోని ప్రజలలో అసమానతలు సృష్టిస్తూ అసహనానికి గురిచేస్తున్న ప్రజా వ్యతిరేక రాజకీయాలను సమూలంగా నేలమాలిగం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమిళ నేలలో ద్రవిడ ఉద్యమం మరియు కమ్యూనిస్ట్ ఉద్యమాలు సమాంతరంగా ముందుకు కొనసాగుతూనే ఉన్నాయి. అందువలన సమష్టి పోరాటాల ద్వారా ఉద్యమిస్తే సమానత్వం సిద్ధించి సమసమాజం వికసిస్తుంది అని చెప్పవచ్చు. ఈ తరుణంలో ఎం.కె.స్టాలిన్ ద్రవిడ సిద్ధాంతంతో పాటు మార్క్సిస్ట్ సిద్ధాంతానికి ఎనలేని ప్రాధాన్యతని కల్పిస్తూ ఆ దిశగా ముందుకు సాగడం ప్రశంసనీయం.

### ప్రపంచ చరిత్ర గతిని మార్చిన..!

కొద్ది మంది వ్యక్తులలో కార్ల్ మార్క్స్ ప్రముఖ మేటివ్యక్తిగా ఉన్నారు. ఆయన అందించిన సిద్ధాంతాలు ప్రపంచవ్యాప్తంగా విప్లవాలకు దారితీశాయి. ప్రపంచం ఇప్పటివరకు ఆయన సిద్ధాంతాల ఆధారంగా అనేక మార్పులకు పునాదిగా నిలిచాయి. 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి, పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప' అనే గొప్ప నినాదాన్ని కార్ల్ మార్క్స్ అందించి ప్రపంచ కార్మికులందరికీ ఉద్బోధ చేసి బాసటగా నిలిచారు. ఆయన గొప్ప విజనరీ కల తాత్వికుడు. కార్మికులు గెలవడానికి ఒక ప్రపంచం ఉంది అనే విశ్వాసాన్ని కూడా ఆయన కలిగించడంలో సఫలమయ్యారు" అని ఎం.కె.స్టాలిన్ అసెంబ్లీ సాక్షిగా కార్ల్ మార్క్స్ చేసిన కృషిని ప్రశంసించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఈ విధంగా ఆయన అసెంబ్లీలో కార్ల్ మార్క్స్ కృషిని ప్రశంసించడం ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోయింది అని చెప్పవచ్చు.

### భారతదేశంలో గతంలో రాజకీయాలు..!

ఎలా ఉన్నప్పటికిని, సామాజిక - రాజకీయ పరిస్థితులు ఏమాత్రం మారనప్పటికిని భవిష్యత్తులో ఏదో ఒక సమయంలో దేశం ఆయా సామాజిక - రాజకీయ మార్పులకు ఆలంబనగా నిలిచి అందరికీ ఆదర్శ నమూనాగా ఉద్ధరించబడనుంది' అని ఈ సందర్భంగా స్టాలిన్ ప్రత్యేకంగా కార్ల్ మార్క్స్‌ను ఉటంకిస్తూ పేర్కొనడాన్ని సునిశితంగా గమనించవచ్చు. 'భారతదేశం గురించి ఎవరూ రాయని సమయంలో దేశం గురించి విషయ విస్తృతంగా సరైన రీతిలో కార్ల్ మార్క్స్ గ్రంథస్థం చేశారు. కార్ల్ మార్క్స్ మరియు ఫ్రెడరిక్ ఎంగెల్స్ రాసిన కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టోను 1931 లో పెరియార్ (ఇ.వి.రామసామి) ప్రత్యేకంగా తమిళంలోకి అనువదించి ప్రచురించారు' అని స్టాలిన్ ఈ సందర్భంగా గుర్తు చేయడం గమనార్హం.

### కార్ల్ మార్క్స్ జీవించి ఉన్న కాలంలోనే...!

ప్రఖ్యాత లేబర్ ఉద్యమం ఓ శతాబ్ధం పాటు కొనసాగడాన్ని గమనించవచ్చు. వంద సంవత్సరాల క్రితం ట్రేడ్ యూనియన్ ఉద్యమం బాగా అభివృద్ధి చెందిన చెన్నై నగరంలో కష్టజీవుల తత్వవేత్త కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని తమిళనాడు ప్రభుత్వం అధికారికంగా నేడు ప్రతిష్ఠించబూనడం అన్ని విధాలుగా సమ-ుచితంగా ఉంటుంది అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. అందువలన ఈ క్రమంలోనే ఈ ద్రవిడ నమూనా తమిళనాడు ప్రభుత్వం 'కష్టజీవుల తత్వవేత్త కార్ల్ మార్క్స్ తాత్వికతను సమున్నతంగా గౌరవించాలి' అనే దానికి అత్యధిక ప్రాధాన్యాన్ని కల్పించడం శుభపరిణామం. అంతిమంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కష్టజీవుల తత్వవేత్త కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని చెన్నైలో ప్రతిష్ఠించే విధంగా సముచిత నిర్ణయాన్ని తీసుకొని ఆ దిశగా ముందుకు సాగడం తమిళ రాజకీయాలలో చారిత్రాత్మకంగా నిలిచిపోనుంది అని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఏది ఏమైననూ 'చెన్నైలో ప్రతిష్ఠింపబోయే ఈ కార్ల్ మార్క్స్ విగ్రహం దోపిడి వ్యవస్థను నిలువరించేలా ప్రజా పోరాటాలకు క్రాంతదర్శిలా నిలిచిపోనుంది' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.



## ఘనంగా ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

**కామారెడ్డి రూరల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06** కామారెడ్డి జిల్లా లింగాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ రామనవమి సందర్భంగా పుర వీధుల్లో సీతారాముల వారి ఉత్సవ విగ్రహాలతో డప్పు చప్పుళ్లు, కోలాటాలు, భజనలు చేస్తూ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. హనుమాన్ మాలదారులు ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నారాయణ, తెలు ఆంజనేయులు, శ్రీనివాస్, అంజిరెడ్డి, పటేల్ నర్సింలు, బందారు. యదన్న, రాంరెడ్డి, రాజారెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 6( ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన కొంటూరి విజయలక్ష్మి,ఓడ్డే దుర్గవ్వకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 26 వేల 600 రూపాయల చెక్కులను ఆదివారం బాధితులకు గోపాల్ పేట్ గ్రామ అధ్యక్షుడు కోర్పతి శేఖర్ అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులతో నిరుపేద కుటుంబాలు తమ ప్రాణాలను రక్షించుకుంటున్నారని.సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించి ప్రభుత్వం ఎంతో మందికి ఆర్థికంగా చేదోడుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సుధాకర్,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, సీనియర్ నాయకులు ఫారుక్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**రెంజల్, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని తాడిబిలోలి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తాడి బిలోలి గ్రామం లోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ ద్వారా వచ్చిన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం గ్రామ రామాలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, సాయి రెడ్డి, జావిదోద్దీన్, సాయిబాబా గౌడ్, రాములు, ధనుంజయ్, రాజు, నితిన్, నర్సన్న, కార్తీక్ యాదవ్, కిరణ్, శ్రీకాంత్,ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, గంగాధర్, అశోక్,నరేష్, సాయమ్మ, అవధుత్ రావు, తదితరులు పాల్గొన్నారు.




## వివేకానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**రామారెడ్డి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి గ్రామంలోని సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగ కళ్యాణానికి హాజరైన భక్తులకు వేసవి దాహార్తిని తీర్చేందుకు వివేకానంద ట్రస్ట్ సభ్యులు భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నరేష్, ఆలయ కమిటీ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్,అలాగే వివేకానంద ట్రస్టు సభ్యులు పాల్గొనడం జరిగింది.

## బిజెపి 42వ ఆవిర్భావ దినోత్సవం

**బిజెపి జెండా ఎగరవేసిన బాన్సువాడ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ**




**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 06.** భారతీయ జనతా పార్టీ బాన్సువాడ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు బిజెపి 42వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో బిజెపి జెండా ఎగరడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగింది.నాటి నుండి నేటి వరకు Nation First - Party Second- Self Last అనే నినాదంతో ముందుకు వె%ఎ%ళుతూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా పనిచేస్తూ పార్టీ 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై నేడు 15 రాష్ట్రాలలో అధికారంలో ఉన్నామంటే కోట్లలాది మంది కార్యకర్తల నిబద్ధత జాతీయభావం కారణంగాపార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు మరియు కార్యకర్తలందరినీ స్మరణ చేసుకుంటూ కార్యకర్తలందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ మాజీ అసెంబ్లీ కన్వీన ర్ చీదర్ సాయిలు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ బిజెపి సీనియర్ నాయకులు ర్యాల మోహన్ రెడ్డి బునపురం విఠల్ రెడ్డి కొనల గంగారెడ్డి చిరంజీవి పాశం భాస్కర్ రెడ్డి శ్రీకాంత్ అశ్విన్ భూమేష్ సాయి సిద్ధార్థ రామకృష్ణ కొండని గంగారం శంకర్ సిద్ది బాలరాజ్ సుధాకర్ గుడుగుట్ల అనిల్ సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి సందర్భంగా కుస్తీ పోటీలు

**రెంజల్, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కలీం బేగ్ మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీరామనవమి రోజున ఆనవాయితీగా వస్తున్న కుస్తీ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కుస్తీ పోటీలను గ్రామంలోని అందరం కుల మతాల కతీతంగా కలిసికట్టుగా ఉండి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే మొదటి బహుమతి 10 తులాల వెండి రింగును, చివరి కుస్తీ పోటీలో గెలుపొందిన వారికి ఇవ్వడం జరిగిందన్నారు. పది తులాల వెండి రింగును నాందేడ్ కు చెందిన రాజు అనే వ్యక్తి చివరి కుస్తీలో గెలుపొంది దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రెంజల్, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలో ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గోపికృష్ణ మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని పది సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు 370 ఆర్టికల్, సిఏఏ వంటి ఎన్నో చరిత్రాత్మక బిల్లులను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్,ప్రధాన కార్యదర్శి ఈర్ల రాజు, పోచయ్య,కిషోర్,లక్ష్మణ్,వడ్డెన్న,ప్రసాద్,రాజు గౌడ్,అంజయ్య, రాకేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నేడు మాచారెడ్డికి షబ్బీర్ అలీ రాక

**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 6.** మాచారెడ్డి మండల కేంద్రానికి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఎంపీ సురేష్ షెట్కార్ సోమవారం పలు కార్యక్రమంలో పాల్గొంటారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మండలంలోని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### తాడ్వాయి మండల కేంద్రంలో మెగా రక్తదాన

# శిబిరాన్ని విజయవంతం చేయాలి

**తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం. అంబేడ్కర్ జయంతి సందర్భంగా...**



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 6.** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో ఈ నెల 14వ తేదీ సోమవారం రోజున అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను తాడ్వాయి మండల కేంద్రంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్, ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని వేసవికాలం కావడం వలన వారికి కావలసిన రక్త నిలువలు లేకపోవడంతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,వారి ప్రాణాలను కాపాడడం కోసం అంబేద్కర్ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, వెంకట్ రెడ్డి,బండారి సంజీవులు, శివాజీ,సంజీవులు,అఖిల్ రావు మహిపాల్,చిరంజీవి, నరేష్,సంతోష్, వినయ్, గఫూర్ లు మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# జై భీమ్ జై బాబు జై సంవిధాన్ కార్యక్రమం

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.. మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి**



**రామారెడ్డి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పర్యటించనున్నరు సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాచారెడ్డి గ్రామంలో జైభీమ్ జైబాపూ జై సంవిధాన్ కార్యక్రమానికి వస్తున్నారు. ఇందులో భాగంగా మొదటగా మాచారెడ్డి ఫంక్షన్ హాల్ నుండి ఎస్సీ కాలనీ వరకు గ్రామ మధ్యలో గాంధీ విగ్రహం వరకు పాదయాత్రగా వెళ్లడం జరుగుతుంది. తదుపరి ఫంక్షన్ హాల్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉంటుంది. ఆ తర్వాత మాచారెడ్డి ఎస్సీ కాలనీలో మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ సన్నబియ్యం తీసుకున్న దళిత వాడలో వారితో కలిసి భోజనం చేయడం జరుగుతుంది. కావున ఇట్టి కార్యక్రమానికి రామారెడ్డి లో గల కామారెడ్డి నియోజకవర్గ సంబంధిత గ్రామ ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామం నుండి గ్రామ అధ్యక్షులు కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని రామారెడ్డి మండల మాజీ జడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

### అంగరంగ వైభవంగా

# సీతారామచంద్ర స్వామి కళ్యాణం

**కళ్యాణ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు**





**రామారెడ్డి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి రాజరాజేశ్వర ఉభయ ఆలయాలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా భద్రాద్రి రామయ్య కు జరిగే బ్రహ్మోత్సవాలకు దీటుగా రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాచీన పవిత్రమైన ఉభయ ఆలయాలు సీతారామచంద్ర రాజరాజేశ్వర ఆలయాలు అతి పవిత్రమైనవిగా పేరుందిన ఆలయాలుగా ఉన్నాయి.శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల విందుగా జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో స్వామివారికి పుస్తె మట్టెలు, ఎదుర్కోలుతో కళ్యాణ మండపానికి తీసుకు వెళ్లడం జరిగింది. తదుపరి స్వామి వారి కళ్యాణ వేదికను ఏర్పాటు చేసి స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు విచ్చేసి స్వామివారి కార్యక్రమాలలో పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే మదన్మోహన్ రావు మాట్లాడుతూ..!**

రామారెడ్డి మండల కేంద్రంలో గల పవిత్రమైన పుణ్యక్షేత్రం ఉభయ ఆలయాలు సీతారామచంద్రస్వామి రాజరాజేశ్వర స్వామిని వారిని దర్శించుకోవడం చాలా సంతోషమని తెలిపారు. అదేవిధంగా ఇదే ఆలయ ప్రాంగణంలో పుట్టి పెరిగిన నుండి ఈ యొక్క ఆలయ విశిష్టత చాలా పవిత్రమైనదని, అదేవిధంగా ఆలయంలో అభివృద్ధి పనుల కొరకు ఆలయ కమిటీ వాళ్లు అడగగానే నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఇదే గ్రామంలో ఇదే ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాలను తిలకించిన ఆనాటి అనుభవాలను ప్రజలతో పంచుకున్నారు. అదేవిధంగా ఈ యొక్క ఆలయానికి మునుముందు అభివృద్ధి కొరకు నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది. ఉత్సవ కమిటీ సభ్యులు, కళ్యాణం లో పాల్గొనే దంపతులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కనీస నిబంధనలు పాటించని
# బిక్నూర్ టోల్ ప్లాజా మేనేజర్, సిబ్బంది

### ఎవరైనా సరే డబ్బులు వసూలు చేయడమే వారి లక్ష్యం
### లోకల్ నాన్లోకల్ తో సంబంధం లేదు
### విలేకరులైన సరే డబ్బులు చెల్లించాల్సిందే
### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 6.** కామారెడ్డి జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిక్నూర్ టోల్ ప్లాజా మేనేజర్ తో పాటు సిబ్బందికి ఇంగిత జ్ఞానం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఎవరి వద్ద టోల్ ప్లాజా డబ్బులు వసూలు చేయాలో ఎవరి వద్ద చేయకూడదు తెలియదా లేకపోతే తెలిసే వసూలు చేస్తున్నారా అనుమానాలను సైతం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు స్థానికులు ఈ గ్రామం నుండి ఆ గ్రామానికి ఆ గ్రామంలో నుండి ఈ గ్రామానికి వెళుతూ వస్తూ ఉంటారు. వెళ్లిన ప్రతిసారి టోల్ ప్లాజాలో డబ్బులు చెల్లించాలంటే నెలకు సుమారు అయిదారువేల వరకు వీరికే అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

**20 కిలోమీటర్ల వరకు టోల్ ప్లాజాకు డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదు.**

నేషనల్ హైవే అథారిటీ రూల్స్ ప్రకారం 20 కిలోమీటర్ల వరకు ఉన్న స్థానికులు ఎవరైనా సరే టోల్ ప్లాజా లో డబ్బులు కట్టవలసిన అవసరం లేదని నేషనల్ హైవే అథారిటీ లో రూల్స్ ఉన్నప్పటికీ 20 కిలోమీటర్లు ఉన్న ఐదు కిలోమీటర్ల లోపల ఉన్నవారు సైతం టోల్ ప్లాజాలో డబ్బులు చెల్లించాలని బిక్నూర్ టోల్ ప్లాజా సిబ్బంది స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనీ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**విలేకరి అయిన డబ్బులు చెల్లించాల్సిందే అంటున్న టోల్ ప్లాజా మేనేజర్, సిబ్బంది**

ప్రతిరోజు జిల్లా విలేకరులు వివిధ వార్తల సేకరణకు జిల్లాలో ప్రతి మండలానికి తిరుగుతూ ఉంటారు. అందులో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి బిక్నూరు మండల కేంద్రానికి వెళ్లాలన్న, ఆ మండలంలోని ఏ గ్రామానికి వెళ్లాలన్న ఈ టోల్ ప్లాజా దాటి వెళ్లవలసిందే టోల్ ప్లాజా సిబ్బంది మాత్రం వెళ్ళిన ప్రతిసారి డబ్బులు చెల్లించాల్సిందేనని విలేకరులని సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ పలువురు విలేకరులు పేర్కొంటున్నారు. గతంలో ఉన్న టోల్ ప్లాజా యజమానులు స్థానికులకు, జిల్లా రిపోర్టర్లకు టోల్ ప్లాజా వద్ద డబ్బులు తీసుకునేవారు కాదు, టోల్ ప్లాజా సిబ్బంది ఎప్పుడైతే మారారో అప్పటినుండి స్థానికులకు, రిపోర్టర్లకు వారి వ్యవహారం తలనొప్పిగా మారింది. తాము ప్రతినిత్యం ప్రయాణిస్తున్నాం అన్న వారు వీరి మాటను లెక్కచేయడం లేదు. దీంతో డబ్బులు చెల్లించవలసి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి టోల్ ప్లాజా యజమానులకు పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# చోరిలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జల్సాలకు అలవాటు పడి చోరీలు పాల్పడున్న నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎల్.రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నాందెడ్ జిల్లాలోని కార్లా గ్రామానికి చెందిన నాందేవ్ ఆనందరావు జల్సాలకు అలవాటుపడి జిల్లాలోని పలు చోట్ల దొంగతనాలకు పాల్పడ్డాడు. గతంలో కూడా ఈ నిందితుడు పలు చోరీ కేసుల్లో జైలుకు వెళ్లొచ్చాడు. గతనెల 5న మాక్లూర్ మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన పరశు దేవానందం తన ఇంట్లో చోరీ జరిగిందని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు మాదాపూర్ లోనిసీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడు పాత నేరుస్తుడని గుర్తించారు. మాణిక్ బండార్ చెక్క వద్ద శనివారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. పోలీసులను చూసిన నిందితుడు అనుమాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని విచారించగా తాను చేసిన దొంగతనాలను ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి 91గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. వెంటనే నిందితుడిని రిమాండ్ కు తరలించారు. ఈ కేసు చేధనకు నిజామాబాదు డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ ఎల్.రాజా వెంకట్ రెడ్డి అధ్వర్యంలో నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్, మాక్లూర్ ఎస్ఐ.ఎం రాజశేకర్, సిబ్బందిని అభినందించారు.



# ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న విద్యాదాత సుభాష్ రెడ్డి

**పాల్వంచ ప్రజాజ్యోతి ఏప్రిల్ 6.** నూతన పాల్వంచ మండలంలోని పరిదిపేట్ గ్రామంలో శ్రీ రామా నవమి సందర్భంగా ముఖ్యఅతిథిగా సీతారామాంజనేయు స్వామి ఆలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా బిబిపేట్ మండలం జనగామ గ్రామానికి చెందిన విద్యా దాత సుభాష్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. ప్రముఖ పరిశ్రామికవేత్త, విద్యాదాత తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి కి పరిధి పేట గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. తదనంతరం శ్రీరామనవమి సందర్భంగా సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలందరూ పాడి పంటలతో, విద్యాబుద్ధులు కలిగి సుఖశాంతులతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మెమొంటో అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చుక్కాపూర్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, జనగామ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, సిద్ధరామిరెడ్డి, చాట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈ మహిళ కనిపిస్తే చెప్పండి



**కామారెడ్డి టౌన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06** కామారెడ్డి పట్టణంలోని గొల్లవాడకు చెందిన కొత్తూరి లక్ష్మీ అదృశ్యమైనట్లు కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 5న ఉదయం లక్ష్మీ ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలు ప్రాంతాలలో గాలించారు. ఆచూకీ లభించకపోవడంతో లక్ష్మీ భర్త సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.



# బాన్సువాడ పట్టణంలో రాములవారి మహా ర్యాలీ

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 06.** శ్రీరామ నవమి సందర్భంగా బాన్సువాడ పట్టణంలో మహా ర్యాలీ శ్రీరామ కాలనీ రామాలయం, బాన్సువాడ రూరల్ మండలం దేశాయిపేట రామా లయం, కొల్లూరు రామాలయం, తిర్మలాపూర్ రామాలయం, బీర్కూరు మండల కేంద్రంలోని రామాలయం మరియు స్వగ్రామం పోచారం రామాలయాలలో జరిగిన సీతారాముల కళ్యాణంలో సతీమణి మతి పుష్ప తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి శ్రీరామనవమి సందర్భంగా స్వామి వారి కళ్యాణంలో పోచారం శంభు రెడ్డి , పోచారం సురేందర్ రెడ్డి , బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తాళం వేసినా రెండు ఇండ్లలో చోరీ

**పాల్వంచ ప్రజాజ్యోతి ఏప్రిల్ 6.** పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎర్రగొల్ల నడిపి సాయిలు తన భార్యతో కలిసి తేదీ 5. 4. 2025. నాడు రాత్రి 10 గంటలకు తన ఇంటికి తాళం వేసి తన కొడుకు ఇంట్లోకి వెళ్లి పడుకున్నాడు తిరిగి ఉదయం 6 గంటల ప్రాంతంలో తన ఇంటికి రాగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి ఇంటిలోని బీరువా తాళం పగలగొట్టి అందులోనుండి మూడు తులాల బంగారు పుస్తెలతాడు మరియు 20వేల రూపాయలను దొంగలించినారు అదే గ్రామానికి చెందిన భువనగిరి రాజు యొక్క ఇంటి తాళం పగలగొట్టి దొంగతనానికి పాల్పడినారని దరఖాస్తు రాగా ఎస్సై అనిల్ కుమార్ మాచారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారని తెలిపినారు.

# జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య



**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 6.** మాచారెడ్డి మండలంలో జీవితంపై విరక్తితో ఒ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మాచారెడ్డి మండలంలోని చంద్రు నాయక్ తండకు చెందిన బింగి ధర్మపురి కి 10 సంవత్సరాల క్రితం రామారెడ్డి మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన జమునతో వివాహం కాగా, వారికి పిల్లల పుట్టకపోవడంతో ఐదు సంవత్సరాల క్రితం వాళ్ల ఇంటికి వెళ్లి పోయినదని, అప్పటినుండి ధర్మపురి మద్యానికి బానిస అయ్యి పనులు చేయకుండా ఇంటి వద్దనే ఉంటు, తేదీ 5 - 4 - 2025 నా రాత్రి 8:30 గంటల ప్రాంతంలో తన ఇంటి నుండి కాల కృత్యాలకు వెళ్తానని చెప్పి వెళ్ళినాడనీ ఇంటికి తిరిగి రాక అదే రోజు రాత్రి వాటర్ ట్యాంక్ మెట్ల పట్టి కి చున్నితో ఉరి వేసుకొని చనిపోయినాడు అని దరఖాస్తు రాగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.